sakshieducation.com

# 202

III

Total No. of Questions - 16

Total No. of Printed Pages - 4

Regd. No.

**Part - II**

**TELUGU, Paper - II**

**(Second Language)**

***Time : 3 Hours*** ***Max. Marks : 100***

**సూచనలు :** 1) ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు రాయాలి.

2) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింది వరుస క్రమంలో రాయాలి.

1. ఈ కింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. 1 × 8 = 8

a) తడవే లేరి పులిందరాజ! చను మధ్యాహ్నంబు డాయంగన
య్యెడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంతమై యుండఁగాఁ
బడు నీవుం గడు డస్సినాఁడ వటవీపంక్తి ప్రచారంబులన్,
విడు కోపం బిదె శాంతి గైకొనుము వాగ్వివాదమిం తేటికిన్.

b) గ్రామకుటీరకోటులను కాపురముండెడు కర్షకాలికిన్
సేమముఁగోరివెంట నెనశింపగఁజేయు నిరక్షరాస్యతన్
శ్రామిక శ్రేయసాస్పద విచారణభావము రెక్కొనం భవ
ద్గ్రామమునందు నిల్పవలె ధార్మిక లైబ్రరి, పాఠశాలయున్.

2. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

a) నిగమశర్మకు అక్క చెప్పిన హితవు ఏమిటి?

b) దైన్యభరితమైన బాలజీతగాని జీవనాన్ని కవి వర్ణించిన తీరు తెలపండి.



sakshieducation.com

sakshieducation.com

3. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

a) గోలకొండ పట్టణ నిర్మాణం – విశిష్టతను తెలపండి.

b) చార్లీచాప్లిన్ జీవితాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా విశదీకరించండి?

4. ఈ క్రింది వానిలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

a) కొత్త ఆఫీసరు ఆఫీసును సంస్కరించడానికి ఎన్నుకొన్న మార్గాన్ని వివరించండి.

b) కొమురయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

c) 'పై పంట' నాటికలోని రైతు ఆర్థిక పరిస్థితులను తెలపండి.

d) కనువిప్పు నాటిక సారాంశం వ్రాయండి.

5. ఈ క్రింది వానిలో ఏవైనా రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2 × 3 = 6

a) నీకు నీయరాదు నిక్కువంబు.

b) దానికీ కాస్తో కూస్తో దయాధర్మం ఉన్నాయి.

c) అడవి తిరిగి అలసి పోయావా?

d) కులధ్వంసంబు నీ కర్జమే?

6. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2 × 3 = 6

a) చిలుకా గోరింకలో హాయిగా ఉండొచ్చు.

b) పరువూ పోతుంది, పరపతీ పోతుంది.

c) ఇదేదో మంత్రలోకంలా వుంది.

d) ఊరుకోక పోతే ఉరెట్టుకోమను.

7. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్తంగా సమాధానం రాయండి. 2 × 2 = 4

a) కృష్ణుడు అమరావతికి ఎందుకు వెళ్ళాడు?

b) రాత్రి వచ్చిన ముట్టంలా వచ్చే వర్షాన్ని గురించి రాయండి.

c) నిగమశర్మ స్వభావం ఏట్టిది?

d) తపసి ఎటువంటి లక్షణాలు కలవాడు?



sakshieducation.com

sakshieducation.com

sakshieducation.com

8. ఈ క్రింది వానిలో ఏవైనా రెండింటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. $2 \times 2 = 4$

a) ఎద్దుకు, యజమాని తండ్రికి గల స్నేహం తెలపండి.

b) లేపాక్ష శిల్ప సౌందర్యాన్ని తెలపండి.

c) భగీరథుని కథను తెలపండి.

d) చార్‌మినార్ నిర్మాణం – ప్రాముఖ్యాన్ని తెలపండి.

9. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. $6 \times 1 = 6$

a) హరినుండి ఏమి తెచ్చి ఇస్తానని నిగమశర్మకు అతని అక్క చెప్పింది.

b) కిరీటి ధనస్సు పేరేమిటి?

c) చరిగొండ ధర్మన బిరుదు పేర్కొనండి.

d) 'భారత భూమి పుష్కల ధనాఢ్య, అనుకునేవాడెవడు?

e) 'ఫ్రీవర్స్ ఫ్రంట్'ను స్థాపించిన దెవరు.

f) బాలజీతగాని జీవితాన్ని కవి ఏమని పేర్కొన్నాడు?

10. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. $6 \times 1 = 6$

a) మొట్ట మొదటి అచ్చ తెనుగు కావ్యం ఏది?

b) గోపీచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

c) 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్య' అని పిలిచిన కవి ఎవరు?

d) 'తెలుగు జాతీయాలు' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?

e) 'స్నేహలత లేఖ' ఎవరి రచన?

f) చార్లీచాప్లిన్ స్వీయచరిత్ర పేరేమిటి?

11. ఈ క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణలతో సమన్వయించండి. $1 \times 6 = 6$

a) చంపకమాల b) కందం c) ఆటవెలది

12. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. $6 \times 1 = 6$

a) ఉత్పలమాల పద్యంలో ఎన్నో అక్షరానికి యతి స్థానం ఉంటుంది?

b) ప్రాస అంటే ఏమిటి?

c) శార్దూలము గణాలు ఏవి?

d) సీస పద్యానికి అనుబంధంగా ఏవి పద్యాలు ఉంటాయి?

e) 'గురువు' అంటే ఏమిటి?

f) మత్తేభములో ఎన్నో అక్షరానికి యతి స్థానం ఉంటుంది?



sakshieducation.com

sakshieducation.com

13. ఈ క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణలతో సమన్వయించండి.? 1 × 6 = 6

a) రూపక అలంకారం b) ఛేకానుప్రాస అలంకారం c) ఉపమా అలంకారం

14. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. 6 × 1 = 6

a) ఉపమేయము అనగా ఏమిటి?

b) అర్థాలంకారం అంటే ఏమిటి?

c) సీత ముఖం చంద్ర బింబం వలె ప్రకాశిస్తున్నది అది ఏ అలంకారం అవుతుంది.

d) వలె, పోలె, అట్లు ఈ పదాలను ఏమని పిలుస్తారు?

e) తల్లిలేక, తండ్రిలేక, తిండిలేక ఏడుస్తూ ఇది ఏ అలంకారం అవుతుంది.

f) వృత్త్యనుప్రాస అలంకారం అర్థాలంకారమా, శబ్దాలంకామా?

15. ఈ క్రింద పేర్కొన్న పదాలను ఆధారంగా చేసుకొని విద్యార్థి అధికారితో సంభాషణను రాయండి.

(ఆదాయి పత్రం – దరఖాస్తు – జతపరుచు – ఉపకార వేతనము) 1 × 6 = 6

16. అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి. 5 × 1 = 5

a) సర్వనామం అంటే ఏమిటి?

b) అతడు హరిశ్చంద్రుడు దీనిలో ఏభాషా భాగం వుంది?

c) రాణి 'మంచి తెలివి' గల పిల్ల వాక్యంలోని విశేషణం ఏమిటి?

d) శ్రీను గ్రంథాలయానికి వెళ్ళాడు వాక్యంలోని క్రియ ఏమిటి?

e) 'రాముడు రావణుని సంహరించాడు' వాక్యంలో సంహరించాడు. అన్నది ఏ భాషా భాగం?

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి. 5 × 1 = 5

a) 'పిల్లలు అల్లరి చేసినాడు' వాక్యంలోని దోషం ఏమిటి?

b) పగిలిన – పలిగిన గా పలకడం లోని ఉచ్చారణ దోషం ఏమిటి?

c) 'అన్నం' ను 'పణ్ణం' గా పలకడంలో వున్న దోషమేమిటి?

d) వాక్య దోషాలు ఎన్ని?

e) 'విధ్యార్థి' పదం సరైన రూపం రాయండి.

---



sakshieducation.com